నీలవేణి

రాయసం వెంకట శివుడు

(1870-1954)

సంఘ సంస్కరణాభిలాషి. వీరేశలింగం గారికి శిష్యుడు. స్త్రీ జనోద్ధరణ, సత్య సంవర్ధిని పత్రికలు వీరి ఆధ్వర్యంలో 1891-99 కాలంలో నడిచాయి. జనానా పత్రికను స్థాపించారు. కమలాక్షి, రాజేశ్వరి నవలికలు, చిత్ర కథా మంజరి మూడు సంపుటాలను ప్రచురించారు. లలిత కథావళి, సోక్రటీసు చరిత్ర వారి యితర రచనలు. కథా రచనలో రాయసం వెంకట శివుడుది ఒక ప్రత్యేకమైన శైలి. ఈ కథలో దానిని మనం గమనించవచ్చు. హాయిగా చదివించే సాధు గ్రాంథికం వీరి ముద్ర. నీలవేణి కథ 1934లో రచించారు.

సముద్రతీరమందలి యిసుకయెడారి జనుల కేమంత వాసయోగ్యముగా నుండును? వేసవిని జాముప్రొద్దెక్కినది మొదలు సాయంకాలము వఱకును సూర్యుని ప్రచండకిరణములకు కాలికాలిన ఇసుకబయలునుండి వేడిమి పై కెగయుచుండును. అచ్చటచ్చట గానవచ్చెడి యుడిగిపోయిన మొలకలు మొదలును ఎండ నుండి తలదాచుకొనుటకు జనుల కుపకరింపవు. జిహ్వకు రుచిగ ద్రావుటకు దగినంత మంచినీరు దొరకదు. సూర్యాస్తమయ సమయమునకు చల్లగాలి తిరుగుట నిజమె. కాని, నిరతము, ఆ పల్లి భూమి నివాసముగ జేసికొనినవారికి, ఏదో సమయమున విహారార్థ మచటి కేతెంచువారలకు వెల, అందరి జీవిత మంతగా సుఖప్రదముగా నుండదు. స్వానుభవమున వారికి స్పష్టముగ గానబడునవి కాలుచుండెడి యిసుక యెడారియు, చెవులు చిల్లులు పడునట్టుగ నిరతము తీరమును మోదెడి యలల చప్పుడును. సముద్రతరంగముల నుండి వీతెంచు శీతలవాయువును సంసార సౌఖ్యసంపదల వలెనే వారికి క్షణభంగురమగు చుండును.

ఐనను, రాతిలోని కప్పకు రాతిలోనె జీవితము గడచిపోవుచుండును. నీలమ్మకు నీలివాడగ నివాసము అనుకూలముగనే యున్నది. నావవేసి కొని తండ్రియు, నన్నయు సముద్రముమీదబోయి, చేపజెల్లలు పట్టుకొని, సంసారము గడుపుకొనుటకు పడు కష్టముల లాభాలకేమీ తెలియును? నీలమ్మయు, తమ్ముడును ఇంటి పనులు నెరవేర్చు తల్లికి గాని, దోనె పనిమీద నుండు అన్నయ్యలకు గాని చేయు సాయ మంతగలేదు. అక్కతమ్ములు, ఒకరినొకరు చెట్టపట్టుకుని, సాయంకాలము

ఆణిముత్యాలు

సముద్రపుటొడ్డునకేగి, అచ్చటి తేనె గవ్వలు, గంగాళువ చిప్పలు నేరికొనుచును, తామిసుకలో దీర్చి కట్టిన బొమ్మరిండ్లను పెద్ద కెరటము లూడ్చివేయగా కేకలు వేయుచు గ్రొత్త యిండ్లు మరల గట్టుచును కాలము గడుపుచుందురు. గోలీల యాట, గాలిపడగ లెగురవేయుట- ఇవియె వారికిని, ఆ పల్లెయందలి యితర పిల్లలకును ముఖ్య కాలక్షేపములు.

◇◇◇

'ఓడలు బండ్లగును, బండ్లోడలగును'. కాలవైపరీత్యముననను, గాంధీ మహాత్ముని కార్యశూరత్వమహిమమునకు పల్లెలు పట్టణములుగను, పట్టణములు పల్లెలుగను

బరిణమించినవి. ఈ మధ్య నొకనాటి సాయంకాలము నీలమ్మ తమ్మునితో బంతమువైచి, తీరమును తాకెడి పెద్దయలలలో నుండి దుముకుచు నొడ్డున చాలా దూరము పరుగిడి పోయెను. అప్పడు వారి కన్నుల కొక వింతదృశ్యమగపడెను. వయస్సు వచ్చిన మనష్యులు, కొందరు, చిన్న పిల్లలవలె, ఒకరిచేత నున్న వస్తువుల నొకరు. పెఱుకుకొన బెనగులాడుచుండిరి. కొందరు తెల్లని టోపీలు పెట్టుకుని, రంగు జెండాలు చేతబట్టుకొని నిలుచుండిరి. సమాచారము కనుగొనెదమని యా పిల్లలిరువురును ఆ గుంపుదగ్గరకు బరుగెత్తి పోయిరి. సముద్ర పట్టీల బందు కాఉప్పును బిడికెండ్లతో బట్టుకొని మూటగట్టిన యైదారుగురు యువకులు నిలుచుండిరి. వారదివరకు ప్రోగుచేసి గుడ్డలలో మూటగట్టిన యుప్పును వారిని ముట్టడించిన సర్కారుభటులు స్వాధీనపరుచుకొని, అంతటిలో దనివినొందక, టోపీల పిన్నవారల చేతుల నుండి యుప్పుకణములనుగూడ గైకొన బ్రయత్నించుచుండిరి. చిన్న యుప్పురాలకై పెద్దవారిట్లు పెనుగులాడుటయందలి సరసత ఆ పిల్లలకు బోధపడలేదు. ఎట్టకేలకు, రక్షక భటులు జెండాల యువకుల చేతుల నుండి యుప్పునంత టిని వశపరుచుకొనిరి కాని, వారిలో నొకడు మాత్రము తన పిడికిలిని వదలకుండెను. రక్షక భటులు వేర్వేరుగను, కలసియును, ఆ యువకుని గుప్పిలి సడలింప నెన్నియో యుపాయములు చేసిరి కాని అన్నియు నిష్ఫలమయ్యెను! అంత జెండాల వారు తమ మార్గమున దాము పోయిరి. రక్షక భటులు, అచ్చట ప్రోగుపడియుండిన యుప్పురాసులను మంటిలో గలిపివైచి, మఱివెడలి పోయిరి.

✧✧✧

పిల్లలలో ననుకరణ శక్తిమెందు. దారిపొడుగు నను నీలమ్మయు, తమ్ముడును రక్షకుభటులు, లవణ సత్యాగ్రహులును జేసినచొప్పున, ఇసుకతో నింపిన యొకరిగుప్పిలి నొకరు విడిపింప బ్రయత్నించి వినోదించుచుండిరి. వారు పల్లెవాడ చేరుటయె తడవుగా, ఇసుకబట్టిన పిడికిలిని సడలించుట ఆ ప్రాంతముల పిల్లలకు వేడుక యాటయయ్యెను. రాత్రి కూడు తిను సమయమున నీలమ్మ తన తల్లిదండ్రులకు తామానాడు చూచిన సంగతి వర్ణించి చెప్పెను. తోడనె యా వార్త పల్లెయంతము వ్యాపించెను. ఇట్లు పండ్రెండు వందల మైళ్ల దూరమున పశ్చిమ సముద్ర తీరమున గాంధీ మహాత్ముడు పన్నిన లవణ వ్యూహరహస్యము, తూర్పున తెలుగు దేశమందలి కుగ్రామమగు నీలివాడకు బ్రాకి ప్రకటితమయ్యెను.

✧✧✧

దళాధిపతి ప్రసాదరావు చౌదరి తన యిరువది మంది శాంతి సైనికులను వెంటనిడుకొని వచ్చి, కొన్ని దినముల క్రిందటనే నీలివాడకు క్రోసుదూరమున నున్న సైకతస్థలమున దన శిబిరమేర్పరుచుకొనెను. సముద్రతీరమున నచ్చటచ్చట లభ్యమైన యుప్పును తన సహచరు లచే నాతడు ప్రోగుచేయించి, సంచులతో దానిని మండల మందలి యితర సత్యాగ్రహ దళము లుండెడి తావులకు బంపుచుండెను. అంత నది దేశములో నమ్ముడుపోవుచుండెను. లవణశాఖ వారు రక్షక భటుల సాయము, గొని, ఈ శాంతి దళము ప్రోగుచేసిన యుప్పున అదాత్తుగ నప్పుడప్పుడు పట్టుకుని, అట్టి ప్రదేశము లందుత్పన్నమైన యుప్పురాసులను బాడుచేయు చుండిరి. కాని, వారలనుకొనునంత సులభముగ శాంతి సైనికులు తమ చేతికి జిక్కిన యుప్పును నిచ్చి వేయువారుకాదు. ప్రసాదరావు చేతిది గట్టిపట్టు! చేతనున్న యుప్పును శత్రువశము చేయుటకన్న, తన ప్రాణమునైన గోల్పోవ సిద్ధముగనుండు నట్లాతడు గానబడెను. ప్రభుత్వోద్యోగులొకచోట నుప్పురాసిని బాడు చేసినచో, వెంటనే పదితావులందలి మేలిరాసు లాతని కనులకు గానవచ్చుచుండును. కావున నిట్టిపగతుని ధారాళముగ జయింపవలనుపడక రక్షకభటులు వీనిని మాయోపాయమున భంగపరుప బ్రయత్నించుచుండిరి.

ఒకనాడు వేకువనే ప్రసాదరావు పడక విడిచి తానెచ్చటికి బోవునదియు శిబిరములోని సహ వాసులకు జెప్పక, ఒంటరిగ బయనమయ్యెను.

తూర్పురేక లింకను ఆకసము నలంకరింపలేదు. తానొకడే యా యెడారిబడి పోవుచుంటినని యాయువకుడు తలంచినను, ఇరువురు పురుషులు వాని జాడలు, కనిపెట్టుచు, మెల్లమెల్లగ వానిని వెంబడించిరి. వీరు రక్షకోద్యోగులు, సమయము చూచి రహస్యముగ వీనికి శాస్తి చేసినచో, వాని యనుచరులు నిరుత్సాహులై యచ్చటినుండి శిబిరమెత్తి వేయుదురని వారి యాలోచన.

ఈ కనుచీకటి సమయమున నెడారినిబడి తా నాత్రమున నొంటరిగ బయనము చేయుచుండుట తలపోయుగా, ప్రసాదరావు చౌదరి మనసు నాశ్చర్యము పొరలిపొరలి వచ్చెను. నెలదినముల క్రిందనే కదా యాతడింకను కళాశాలలో జదువుసాములు సాగించుకొనుచుండెను! ఇంత శీఘ్రముగ పుస్తకములు మూలవైచి జెండా చేతబట్టుదునని కలనైన నాతడనుకొనలేదు. పెద్ద సుడిగాలి వీచునప్పుడు, చిన్న మొలకలు మొదలుకొని మహావృక్షముల వరకును, చెట్లన్నియు నూగాడజొచ్చును. సబర్మతీతీర కుటీర నివాసియగు నొక మానవ మాత్రుని చేసైగనెకదా; భారతదేశమంతటి నొక్క పెట్టున గలచివైచిన యీ మహావాయు వుద్భవమయ్యెను! చిన్ననాటి నుండియు నాయువకుని కుత్సాహజనకములైన యాశలు, నాశయములు నిపుడేమైపోయినవి? పుడిమియందలి నదులన్నియు తుదకు సముద్రగత మగునట్లు, ప్రజలందరి కోరికలును గాంధీ మహాత్ముని మహోద్యమమున గలసిపోయెనే! భరతదేశమందలి ప్రతిభావంతులు గాంధీ మహాత్ముని మహాశయములె తమ యాశయము లని తలపోయుచు, నోరుమెదపక, ఆ వీరుని పాదచ్ఛాయల నడుగులు నెట్టుచున్నారే! ఇదియె కదా మహాపురుషుని వ్యక్తిత్వమునకును, సామాన్య మానవ ప్రకృతికిని గల తారతమ్యము!

✧✧✧

ఇట్టి యూహాపరంపరలో నిమగ్నుడై నడచుచుండెడి యాయువకుడంత తనకాలికి నేలలో గొంత భేదమగపడగా, అదాత్తుగ నిలచి, చేత గొంతయిసుక తీసి, ఒకటి రెండు కణములు నోట వేసికొని రుచిచూచి యుప్పుని గ్రహించి, అచ్చట తన జెండా పాతెను. ఉప్పునేల యెంతమేర వ్యాపించెనో చూతమని యపుడాతడు వంగి చేతితో భూమి నచ్చటచ్చట తడివి పరిశీలించు చుండెను. ఇంతలో వెనుకనుండి యధాత్తుగా వాని శిరస్సునను, వీపుమీదను లాఠీకఱ్ఱ పట్లు శర వేగముగ గురిసెను. "హరిహరీ! గాంధీకి జై!" అనుచు-ఆ యువకుడు స్పృహతప్పి నిలువన బడిపోయెను. తాము దిగ్విజయము చేసినట్టుగ ముదమందియు దొంగతనము చేసినట్టుగ దొట్రుపడి, పగతురంత పలాయితులయిరి.

ఆనాడు సూర్యోదయ సమయమున నీలమ్మ సముద్ర తీరమున సోదరులతో గలసి యాటలాడు చుండెను. ఈ మారు అన్నయు వారలతో గూడియుండెను. చెల్లెలికంటే అన్న రెండు మూడేండ్లు మాత్రమే పెద్ద. వాడిపుడు తండ్రి

ఆడపిల్లల యిల్లు (హైకూలు)

గోడకు బొట్లు
మొలిచాయంటే అది
ఆ యిల్లే మరి...

పండుగలన్నీ
నెల ముందస్తు వస్తే
ఆ యిల్లే మరి...

మాటల మోత
వీధికి వినిపిస్తే
ఆ యిల్లే మరి...

గాజుల మలారం
ముంగిట్లో ఆగిపోతే
ఆ యిల్లే మరి...

బాడిగార్డులు
పచారీలు కొడితే
ఆ యిల్లే మరి...

-బద్ది నాగేశ్వరరావు

చేతికంది యింటిపనులలో నాతనికి దోడుపడు చుండెను. ఐన నపుడుపుడు మాత్రము, మొన్న మొన్ననె కడిచిపోయిన వాని బాల్యక్రీడాదినములు వాని మనస్సున మెరమెరలాడుట చేత పని నుండి వాడొకటి రెండు రోజులు ఆటవిడుపుగైకొని, తోబుట్టువులతో దిరుగాడుచుండును. ఈనాడా ముప్వురు పిల్లలును, అలలను దప్పించుకొని దుముకు లాడుచు, తమలో దాము పంతములు వైచుకొని నీటి యొడ్డున చాల దూరము పరువులెత్తిరి, ఒడ్డున కనతిదూరమున నంతనొక రంగు జెండా కనబడి వారు నిలిచిరి. అప్పుడు నీలమ్మ, "అన్నయ్యా! నేను, తమ్ముడు మొన్న చూచిన జెండా లిటువంటివె సుమీ! అక్కడ యింకా కొన్ని జండాలుండును. పోయి చూదాము రండి!" అని పలికి, తానచటికి దారి తీసెను. సోదరి వెంటనే యన్నదమ్ములాత్రోవను నడచి పోయిరి.

అక్కడ మరి యేజెండాలు గాని, మనుషుల జాడ గాని గానరాకుండుట చేత, తిరిగిపోవుదమని అన్నయు దమ్ముడును చెప్పినను, తన కంటికి నిసుకమీద నల్లగ నేదో దూరముగ గనబడు చున్నదని నీలమ్మ పలికి, తానచ్చటికి బరుగెత్తి పోయి, "అన్నయ్యా, ఇటు రండి. ఇక్కడెవడో మనుష్యుడు పడిపోయినాడు!" అని కేకవేసెను. వారట్లు చూచినది నాడు వేకువనె రక్షక భటుల క్రూరప్రహరణములబారి పడిన శాంతి దళాధిపుడు ప్రసాదరావే!

నాడు పోలీసుల నెవరిని గాని తన పిడికిలి నుండి యుప్పు గైకొననీయని మేటి బలవంతుడె నేడు నేలబడియుండుటకు నీలమణి మిగుల వగచెను. శరీరచలనము లేని యితడు మృతు దయ్యెనని యా బాలిక భావించెను. ఆ బలాధికుని మీద నీర్ష్య చేతన వైరులాతనికిట్లు చేసిరని యాచిన్నది తలంచెను. తామింటికి జని పెద్దవారితో నీ సంగతి చెప్పుదమని యన్నదమ్ము లనిరి. శవమునొద్ద నిలువరాదని యన్న చెల్లెలిని వారించెను. కాని, యా శాంతి సైనికుని కింకను కొనయూపిరి యుండవచ్చునని నీలమ్మ నమ్మకము. కావున నా ముప్వురు పిల్లలును పడిపోయిన యువకుని ప్రయాసమున వెలికిల బరుండపెట్టిరి. అంత, చెల్లెలియాలోచన చొప్పున రోగికి గొంతుక తడుపుటకెచ్చుట నైన మంచినీరు తెచ్చుటకై అన్న బయలుదేరెను. ఊపిరి సరిగా విడుచుట కిపుడనుకూలముగా నుండుటచేత, ఏ కోశముననో ప్రాణలేశమంటిపెట్టుకుని యుండిన యాశాంతిసైనికుడు, అంత మెల్ల మెల్లగ శ్వాసము విడువజొచ్చెను. ఒక తాటియాకుదొప్పతో నిపుడు అన్న తెచ్చిన నీటితో, చెల్లెలు రోగిమొగము గడిగి, ఒక కొన్ని నీటి బిందువులు వాని నోట మెల్లగ బోసెను. అవి గుటకపడినవి! ఇట్లు శీతలోప చారములు చేసి, మృత్యుముఖము నుండి యా యువకుని యసువులు దక్కించితిమని యా పసి వారు మిగుల ముదముందిరి. వాని కింకను స్పృహ రాకుండినను, ప్రాణములు నిలిచె ననుట స్పష్టమయ్యెను. ప్రచండ భానుని కెదురుగ మండు చుండెడీ యిసుకనేలలో వాడు పండుకుని యుండుట ప్రాణో పద్రవకరమని వారెంచి ఎటులైన వానిని తమ గ్రామము చేర్చుట కాలోచించిరి. అక్కయును దమ్ముడును రోగిమీది కెండ రాకుండ జూచి వాని కుపచారములు సలుపు చుండునట్లును ఈలోపుగ అన్న వేగముగ బోయి తమయూరి వారికీ వార్త చెప్పి వారిని గొని వచ్చుటకును వారేర్పరుచుకొనిరి. ఒక గంటలోనే నీటి వాడ గ్రామస్థులు సవారిలో ప్రసాదరావును తమయూరికి గొనివచ్చిరి. నీలమ్మ కుటీరము ప్రక్కనుండు గుడిసెయె రోగికి విడిది. అతని దేహమునందలి దెబ్బలకు, గాయములకు నపుడు మందులు పట్టించిరి. రోగి నోట మెల్లమెల్లగ పలుచని జావ పోయుచూ నీలమ్మయు, ఆమె తల్లియు వాని మంచము నొద్ద గనిపెట్టుకొని యుండిరి.

✧✧✧

రాత్రికి ప్రసాదరావు కొంత తెప్పల్లెను. స్పృహవచ్చి యాత డిటునటు తేరిపారచూచెను. తానొక గుడిసెలో మంచముమీద బందుకొని యుండుటయు, పల్లెవారు తన కుపచారములు సలుపు చుండుటయు గని పెట్టి, ఇది వట్టి కలయని యాతడు మొదట తలంచెను. బాధ

చేతను, నీరసము చేతను ప్రసాదరావు మూలుగుచు, హీనస్వరమున దనజెండా యేమయ్యెననియు, తానెచట నుంటిననియు వారలను ప్రశ్నించెను. సత్తువచేరువరుకింక కొంత జావ సోసి, అతని జెండా సురక్షితముగ నచటనే యుండెననియు, వాని సమాచారము క్రమముగ నెరిగింతుమనియు, వాడేమియు నలజడి పడనక్కరలేదనియు, తల్లియు, గూతురును వాని నూరార్చిరి. పతాకము సురక్షితమని వినునపుడు సైనికుని ముఖకమలము సంతసమున వికసనమందెను.

క్రమక్రమముగ ప్రసాదరావునకు దెలివి వచ్చెను. పల్లెకన్నియవలన దన ప్రస్తుత సమాచారము విని యాతడాశ్చర్యమందెను. గ్రామస్థులును, ముఖ్యముగ నింటివారును, తనకు జేసిన సహాయసపర్యల కాతడు కృతజ్ఞత కలిగియుండెను. దైవసంఘటనము లెంత విచిత్రము! అందరికంటెను నీలమ్మ యాతని కిపుడా ప్తురాలయ్యెను. అత్యధిక బాధాపీడితుడై, కాలుసేతులు గదుపు కొనుటకైన శక్తిలేని యా యసహాయస్థితిలో, తనకీ యబలను రక్షకురాలినిగ జూపినందు కాయోధుడు దేవుని బొగెడను. నీలమ్మయె వాని కిపుడు తల్లియు, నేడుగడయు!

◇◇◇

మరునాటి యుదయమునకు శాంతి సైనికులు వెదకికొనుచు వచ్చి, నీలివాడలో నీకుటీరమున బడియుండిన తమ నాయకుని గలసికొనిరి. శత్రువుల దౌర్జన్యమున కాహుతిగావలసిన తమ చెలికాని యసువులు, ఈ యూరివారి సాయమునను, ఈ పల్లెపిల్లల సౌజన్యమునను నిలిచియుండుటకు వారెంతయు సంతసించిరి. అనుంగుమిత్రుని దమబుజములపై నుంచుకొని శిబిరమునకు గొనిపోవలెనని వారు మొదట సంకల్పించిరి. గ్రామవాసులు వారించిరి. రోగియభిప్రాయము నదియె. ఎట్టి యుద్రేకమునకు నవకాశమీయని యానిశ్శబ్ద ప్రదేశముననే యుండినచో, కొలది దినములలోనే తమ నాయకుడు స్వస్థుడగునని సైనికులును దలంచిరి. కావున ప్రసాదరావు కాపల్లెవాడ మరికొన్ని రోజులవరకును నివాసస్థలయయ్యెను.

నానాట ప్రసాదరావునకు శరీరము నెమ్మదినొందెను. గాయములు మానజొచ్చెను. జ్వరము నివారణమయ్యెను. నీరస మొకటి తప్ప వాని దేహమున నిపుడే లోపము గానిపించదు. తక్షణమె తన శిబిరము జేరి, తన కార్యములేల తాను చక్క పెట్టుకొనరాదని యా యువకుడు విసువునొందెను. ప్రపంచ రంగమంతయు కార్యమయమై యుండగా, తానీమారుమూల పల్లెలో హాయిగ పాన్పుమీద బవళించి, తన ప్రజ్ఞాపౌరుషములనన్నిటిని జోకొట్టి నిద్రపుచ్చు చుంటినని యాశూరుడు తన్నుదాను నిందించు కొనెను. ఆ వీరుని మనస్తీవ్రత ఏదేని కార్యసాధన మున గాని యుపశమింపదని యాలోచించి, నీలమ్మయు దల్లియు వానిని జూచి, "అయ్యా, మీరు తెలిసిన వారు. ఇక్కడెవరికిని చదువు రాదు. గాంధీ మహాత్ముని ప్రభ దేశమంతా మోగి పోతున్నది. ఆ సంగతులేమైనా మా వాళ్లకు మెల్లగా చెప్పగలరా? అని యందించిరి. తన రొట్టె నేతిన పడెగదాయని యా యువకుడు సంతసించి, అట్లే చేతుననెను. ఇటు లాపల్లెవాడ యందు దేశ

వృత్తి విద్యలు

యల్‌కేజీ నుండీ కేజీలు
మోసిన అనుభవం-
నూరు కేజీలు బరువు
మోయగల చాకచక్యం!

బస్‌లో హోం వర్కు
చేసిన అనుభవం-
ఈనాడు కండక్టరుగా
విధి నిర్వహణలో ఉపయోగం!

రన్నింగ్‌లో బస్‌లు
ఎక్కగలిగిన నేర్పరితనం-
పల్లీలమ్ముతూ బోగీలు
మారగలిగే నైపుణ్యం!

-సాయిప్రకాష్

పరిస్థితులు, లవణ సత్యాగ్రహము, స్వరాజ్య సంపాదనము మొదలగు విషయములను గురించి సత్యాగ్రహుల యభిప్రాయములు వ్యాప్తము లయ్యెను.

ఒకనాడు ప్రసాదరావుతో నీలమ్మతల్లి, "మా పల్లెవాళ్లకు కూటికి లేకున్నను, కల్లుకర్చు తప్పదు నాయనా!" అని మాటల సందర్భముననెను. ఇది నిమిత్తముగా ప్రసాదరావు మద్యపాన నిషేధమును గురించి యచటి జనులలో కొంత ప్రబోధము కలిగించెను. అచ్చటి వారు కట్ట సారాయిలు వధించనుట్టు కృషి సల్పెను. నీలమ్మ యింటి నుండి యారంభమైన యీ సంస్కరణము కొలది దినములలోనే గ్రామమంతయు వ్యాపించెను.

✧✧✧

ఇపుడు ప్రసాదరావునకు బరిపూర్ణారోగ్యము గలిగెను. దళ నాయకుడు లేని శిబిరము జీవము లేని కళేబరమువలె నుండెనని సైనికులు చెప్పిరి. తాను బోయి వచ్చెదనని యింటివారి యొద్దను, గ్రామస్తుల యొద్దను ఆ యువకుడు సెలవు గైకొనునపుడు, ఉభయ పక్షముల వారును విశేష భావోద్రేకపూరితులైరి. ఆ సజ్జనుని హితబోధనము ననుసరించి తమ దినచర్య నడపుకొందుమని గ్రామ వాస్తవ్యులు వాగ్దానము చేసిరి. తాము శాంతి సైన్యమున జేరుదుమని పలువురు యువకులు గుడ్డ జెండాలతో వాని వెంట బయలుదేరిరి. పల్లెవాడిలో ప్రసాదరావు ప్రవాస దినములు వ్యర్థము గాకుండెననుటకివియె ప్రబల నిదర్శనములు.

ప్రసాదరావు చేపట్టిన యుద్యమ మా ప్రాంతములందిపుడు బాగుగ జరుగుచుండెను. నాయకుడు మరల తమ్ము గలసికొనినప్పటి నుండియు సైనికులత్యుత్సాహంబున దమ పనులు నెరవేర్చుచుండిరి. పల్లెపటాలపు పిల్లలా ప్రాంతపు వారలె కావున, వారు గుట్టలు గుట్టలుగా నుప్పురాసులు దెచ్చి పేర్చుచుండిరి. మద్యపాన నిషేధ ప్రచారము పల్లె నుండి పల్లెకు బ్రాకిపోయెను. అంత చుట్టుపట్టుల గ్రామముల నుండి ప్రజలు గుంపులు గుంపులుగ వారి శిబిరమును జూడవచ్చుచు, కానుకలు, చందాలను గ్రుమ్మరించిరి. నిరుపేదలు ఉప్పునేరి తెచ్చి యిచ్చుచుండిరి. ఇట్లు అర్థబలము, అంగబల మును సమృద్ధముగ గల యా శాంతి సైనికులు; తామింక దుర్జయులమనియె భావింపదొడంగిరి.

ప్రసాదరావు మాత్ర మట్లెన్నడును దలంచువాడు కాడు. ప్రథమము నుండియు నియమానుసార జీవితమున కభ్యాసపడి, పలుమారాత డాత్మపరీక్ష చేసికొనుచుండువాడు. తన చదువు సాములును, ప్రజ్ఞా ప్రతిభలను జూచుకొని విఱ్ఱవీగువాడు కాడు. కలిమియం దణకువయు, లేమియం దోరిమియు నియమము లగ జేకొనినవాడు. పరిస్థితులు తమకిపుడెంత ప్రోత్సాహకరముగ నుండినను, భవిష్యత్తునందవి తారుమారగునపుడు తామెట్లు తెప్పరిల్లగలమా యని యాతడాలోచించు చుండును. అతనికి సత్యమె నిదానము, ధర్మమె కర్తవ్యము, సత్యదీక్ష గల గాంధీ మహాత్ముని యుద్యమమున నుల్లంఘించుచుండుట కాతడు వగచుచుండును. నిత్యబ్రహ్మచర్య దీక్షతో నుండవలసిన సత్యాగ్రహు లలో ననేకులు సుఖలాలసులగుట యాతనికి దుఃఖావహముగా నుండెను. పగతురనైన బ్రేమింపవలెను సుమీ యని సతత గురూత్తము డుపదేశించుచుండినను, అచటి శాంతి సైనికులు రెండు మూడు మారులు ప్రభుత్వోద్యోగులను బరిహసించి, వారియెడ దౌర్జన్యము చూప సిద్ధము కాలేదా?

చుట్టుపట్టుల పల్లెలవారు శిబిరమునకు వచ్చి, తనకు వేసెడి తెంపులేని ప్రశ్నములకు ప్రసాదరావు ప్రశాంతముగ సమాధానము లిచ్చుచుండుట వృథా ప్రయాసమని సైనికులలో పలువురి తలంపు. ప్రేమ, దయ, సత్య సంధతయును సత్యాగ్రహుల ముఖ్యసాధన కలాపమని దళాధిపతి వారల కొత్తిచెప్పు మాటాడుటకు సందేహించుచు, ప్రసాదరావు ప్రోత్సహింపగ నిట్లుపలికెను: "అయ్యా, కల్లుతాగవద్దని కదా మీరు బోధిస్తు న్నారు. చిన్ననాటి అభ్యాసాలు వక్కసారిగా

కట్టిపెట్టడము సులభమా? 'పాదుకల్లు మానివేయండిరా!' అని నేను మా పల్లె పిల్లలతో నొక్కిచెపితే, 'చదువుకున్నవాళ్లు, సత్యాగ్రహులు, కాఫీవుపమాలు కట్టిపెట్టిన మరునాడు, మేము మా కల్లు ముంతలు పగలగొట్టుతాము లే!' అన్నారు."

దీనికి ప్రసాదరావు తానేమియు సమాధాన మీయక, చుట్టునుండు సోదర సైనిక సమితిని జవాబు చెప్పుమనెను. కాఫీ నాగరికతకు చిహ్నమని కొందరును, కల్లు వలె కాఫీ కయిపు చేయదని కొందరును, మద్యమునవలె దుర్వాసనలు కాఫీ నుండి వెడలవని మరి కొందరును సమాధానము లిచ్చిరి. దళాధిపతి యపుడందుకొని, కల్లు కాఫీలు రెండును దేహమునకు బలమేమియు నీయక తాత్కాలికోద్రేక మును మాత్రము గలిగించెడి విష పదార్థములె యనియును, శరీరమునకు రెండును సమానముగ చెఱుపు చేసెడివె యనియును, తమ టీ కాఫీల యలవాటు త్యజింపలేనివారికి మద్యము వర్జింపుమని పామరులకు బోధింపనధికారము లేదనియును తీరుపు చెప్పెను.

ఇట్లు ఆ శిబిరమున కాఫీ నీళ్ల కొరకు సైనికులు కొందరు తెల్లవారనీయకుండెడి దురభ్యాసము తొలగిపోయెను. పల్లెలోని వారు మద్యపానము వర్జించుటకు తగినంత ప్రోత్సాహమపుడు గలిగెను.

✧✧✧

ముఖ్య పట్టణమందలి నాయకులొకరొకరె బంధితులై కారాగృహమునకు బోవుట వలన, వెంటనే తన దళమును దీసికొని వచ్చి, తానొక యున్నత పదవిని స్వీకరింపుమని ప్రసాదరావున కిపుడాహ్వానము వచ్చెను. ఈ ప్రాంతములం దిన్నాళ్లును సత్కార్యములు జరిగించిన శాంతి సైన్యమిపుడు తమ్ము వదలిపోవుట చుట్టుపట్టుల వారికి విషాదకరముగ నుండెను. తాను పోయి వచ్చెదనని ప్రసాదరావు నీలివాడ వారికి జెప్పినప్పుడు నీలమ్మ కంట నీరు పెట్టుకొనెను. ఎంతసేపటికిని ఆ బాల యూరకుండినది కాదు. ఒడలెఱుగక యెడారిలో బడియుండిన తనను దమ యింటికి జేర్చి లెక్కలేని యుపచారములు సలిపి, తన ప్రాణములు గాపాడిన నీలమ్మ ప్రసాదరావునకు బ్రాణ సమానము గదా! అట్టి సుగుణమణిని సంతృప్తిపరచుట యా శూరుని ముఖ్య విధి. కావున నెటులో యాకన్య నొడంబఱిచి, స్వస్థచిత్తమున దానాగ్రామము విడువవలెనని యా యువకుని కోరిక. ఎట్టకేల కాబాలకు హృదయగతమగు వాంఛ పోకడ లాతనికి దెలియవచ్చెను. ఆ సుందరి కా యువకుని మీద జెప్పనలవి గాని ప్రేమ యేర్పడెను. ఇట్టి ధీర దాక్షిణ్యశీలుని దాను వరించి వివాహమాడకున్న దన జీవితము వ్యర్థమని యామెలత తలంచెను. కుల విద్యా సంపద లందధికుడైన యాశూరుడు తన కందని ప్రాని పండని యాబాల యావంతయు దలంపదయ్యెను.

ఇంక, ప్రసాదరావును గురించి యేమి చెప్పము? మనసార వలచిన చేడియనెగాని తాను జెట్టపట్టనని చిన్ననాట నుండియు బ్రతినవట్టిన ఛాందసుడాతడు. ఆ పల్లెపడతి కుల విద్యా సౌభాగ్యము లాతడారయలేదు. దైవ సంఘటనము లెంతటి విచిత్రములో కాని, ఆ ముద్దియమోము గాంచిన నిమేషము నుండియె యా యువకుని డెందమాలతాంగియందె యవలగ్నమై యుండెను. అంతటి సదయ హృదయనెన్న డాసరసుడు గాంచి యుండలేదు. తానెపుడైన బరిణయమైనచో, ఆ చెలువనే స్వీకరింతునని యాచతురుడు తన హృదయమును సమాధానపరచుకొనెను.

ప్రేమ!

వాత్సల్యం + ప్రేమ
మానవ సంబంధాలు
ఆలోచనా శకలాల్లో
కళ్ళల్లో తడా?
అవును! నువ్వు నన్ను
ప్రేమిస్తున్నావు!!

–గుడిమెట్ల గోపాలకృష్ణ

మనమున నమ్మిన సత్యమును వలసినపుడు వెలిపుచ్చుట కాధీరుడు వెరచెడివాడు కాదు. ఐనను దేశమంతయు సంక్షోభించెడి యీ యసమయ మున పెండ్లి మాటలు తలపెట్టుట యనుచితము గదా! నీలమ్మయైనను అవసరమని తన నా తరుణమునవె వరిణయంము కమ్మని పట్టుపట్టునంతటి వెర్రిది కాదు. దేశ పరిస్థితులు చక్కపడిన పిదపైనను, తన వాంఛాసాఫల్యమున కావంతయైన నవకాశమగునాయనియె యా సుందర సంప్రశ్నము. ఈ చిన్ని ప్రశ్నమునకు గల సమాధానము నందె యాసుదతి యాశా ప్రపంచమంతయు కేంద్రీకృతమై యుండెను.

ఎట్టకేలకు మనసు దిట్టపరచుకొని, ప్రసాదరావు చౌదరి ఆ పల్లెకన్నియ ముద్దువ్రేలికొక ముద్దుటుంగరము పెట్టి ముద్దు పెట్టుకొనినపుడే ఆ కలికి ముఖకమలము కలగదేరెను. ఇపుడచటికి వచ్చి బారులుతీరి నిలిచిన శాంతి సైనికుల నయనముల కాబాల పల్లెవాడ యాడబడుచువలె గాక, ఏ వీరపత్నివలెనో కానబడెను. శీలముతో గూడిన సౌందర్యవిభవమెపుడు నిట్టిదియె. ఇపుడు నీలివాడకు వీడుకోలు చెప్పెడి శాంతి సైనికులు గాంధీ మహాత్మునకును, ప్రేయసి నీలవేణితో గూడిన తన ప్రియసేనాని మీదను అమితోత్సాహ పూరితమగు జయధ్వానములు గురిపించిరి.

✧✧✧

ఇది జరిగి ప్రసాదరావు ముఖ్య పట్టణమునకు వచ్చిన కొలది దినములకు యొక నాడాతనిని రక్షక భటులు బంధించి, మారుమూల గ్రామమున మకాము చేసి యున్న న్యాయాధిపతి యొద్దకు గొనిపోయిరి. నిందితుని ప్రతివాదనయే లేని యిట్టి యభియోగములతో న్యాయ నిర్ధారణమున కెంతకాలము కావలెను! దండనాధిపుడు విచారణ ముగించి, తన గదిలో కూర్చుండి తీర్పు వ్రాసి బైటి వసారాలోని రోదన శబ్దము విని, గవాక్షము నుండి వెలుపల కట్టుకచూచెను. ఒక యువకుడు దూరమున నిలిచి, తన ప్రేయసి వీడుకోలు కొరకు ప్రతీక్షించుచుండెను. అతడె నిందితుడగు ప్రసాదరావు. ప్రియుడు కోమలి ముంగురులు సరిచేయుచు, విలపింపవలదని యూమెను వేడుచు, తన చేతి రుమాలతో ఆ దీనవదన కన్నీరొత్తుచుండెను. ఏడాది తిరుగకయె తానింటి కేతెంచెదనని యాకాంత నతడెంత యూరార్చ జూచినను, ఆ యతివ కనుదోయి నుండి యశ్రుకణము లొలుకుచునే యుండెను. రాజరత్న మొదలియారు "రాతి గుండె న్యాయాధిపతి" యని పేరు మ్రోగినవాడు. పేరు పెంపులు, బిరుదు కితాబులును గురిపించెడి రాజానుగ్రహసం పాదమునకు దగిన యవకాశము లివియె కదా! ఐన నీ దృశ్యమునకు, శ్రావణ వర్షమునకు నల్లరాల కొండ చెమ్మగిలునట్టుగ, ఆ యుద్యోగి హృదయమించుక మెత్తగిల్లెను. పరులకు మార్గప్రదర్శకుడు గావలసిన విద్యాధికుడగు ప్రసాదరావు వంటి యపరాధికి తగిన శిక్ష వేయవలెనని యపుడె వ్రాసిన తీర్పు కాగితము నా న్యాయమూర్తి పర్రున చింపివైచి, వేరొక కాగితము గైకొని, ముద్దాయి సత్యాగ్రహ దీక్షను తీవ్రముగ నెఱపజూచెడి సాహసికుడైనను, కోమల హృదయుడగు నీ తరుణ వయస్కునికి కొంత క్షమ చూపినచో త్వరలో నీతడె ప్రభు భక్తి పగాయణులలో మిన్నగ పరిణమింపగలడను విశ్వాసమున నాతనికి స్వల్పశిక్ష నొసంగు చున్నానని తీర్పు వ్రాసి, తన డెందమందలి యుమ్మలిక మొకింత యపనయించుకొనెను.

✧✧✧

ఇదివరకు జెప్పిన యుదంతములు జరిగి యిప్పటికి సుమారు సంవత్సరమైనది. ఏడాది గిర్రున దిరిగి రాగా, మల్లెమొగ్గలతోను, మంద వాయువులతోను గలసి మరల వసంతము నీలివాడ గ్రామమున బ్రత్యక్షమయ్యెను. ఇపుడు నీలవేణి యెచట నున్నది? ఏమి చేయుచున్నది? కడచిపోయినది యొక వత్సరమెయని లోకము లెక్క వేసికొనుచున్నది కాని, నీలవేణి యంత రంగమున కీలోపుగ సమకూరిన యనుభవ సంచయము పది సంవత్సరములకు సరిపడి యుండెను. ఇపుడు నీలవేణి సముద్రపు వొడ్డున నాళువచిప్పలేరు చుండెడి పల్లెబాలిక కాదు. ఆ సుదతి వేరు, ఆమె యూహలు, ఆమె యాదర్శము లను పల్లెలు, పట్టణములును వ్యాపించి యున్నవి.

దేశహితైక బుద్ధితో ప్రియుడు కారాగారమున గాసిల్లుచుండగా, తాను స్వగ్రామమున విహరింప నిచ్చగింపక, ఆ సుగుణవతి స్త్రీలు సలుపు విదేశవస్త్ర బహిష్కరణోద్యమమున బాల్గొనియెను. పగలంతయు నెండలో బజారుల యందు నిలుచుండి, విదేశ వస్త్రముల కెగబడువారి నవి కొనవలదని దైన్యమున వేడుచు, వారల చీవాట్లను రక్షక భటుల కఠిన చర్యలను లెక్క చేయక విధుల నెరవేర్చు నెలతలలో నీలవేణి మిన్న యయ్యెను. చెన్నపురి నుండి యాహ్వానము రాగా నీలవేణి యంత నానగరమునకేగి, యచిరకాలముననే యచటి నారీమణులకు నాయికయ్యై, ఆంధ్ర భామినులు ధైర్య స్థయిర్యమందు బట్టుకొమ్మలని తమిళ సుందరులు శ్లాఘించునట్టుగ మెలంగెను. నీలవేణి నంతట రక్షక భటులు బంధించుట, అచటికిపుడు న్యాయాధిపతిగా నేర్పడిన రాజరత్న మొదలియారు ఆరు నెలలా ధైర్యవతికి కారాగృహ శిక్ష విధించుట మున్నగునవి వార్తా పత్రికలకెక్కిన చారిత్రక విషయములె.

✧✧✧

భారత దేశోద్ధారకుడగు గాంధీ మహాత్ముడును, భారత జన శ్రేయోభిలాషి యగు ఇర్విను ప్రభువును దేశమున శాంతి నెలకొల్పుటకు జేసికొనిన సమాధానము ననుసరించి కారాగార బంధితులైన సత్యాగ్రహు లొక్కరొక్కరె చెరసాల నుండి విముక్తులగుచుండరి. వేలూరు కారాగృహము నుండి వెలువడిన నీలవేణిని సమ్మానించుట కేగిన దేశ భక్తులలో ప్రసాదరావు చౌదరి యొకడు. అదివరకే శ్రీకృష్ణ జన్మస్థానము నుండి విముక్తుడై వచ్చిన చౌదరి యిపుడు తన ప్రేయసిని గలిసికొనునపు డానందపరవశు డయ్యెను.

తనకు సుస్వాగతమిచ్చుటకు దనవారు చెన్నపురి వచ్చి వేచి యుండిరని వేలూరి కారాగృహ ముఖ ద్వారమున బ్రియునివలన వినిన నీలవేణి యంతట వారిని గాంచ నువ్విళులూరు చుండెను. చెన్నపురి రెయిలు స్టేషనులో నడుగిడునప్పటికి సత్యాగ్రహ ప్రముఖులును, నీలివాడ బందుగులును ఆమెను పూలమాలలతో ముంచివేసిరి. ఊరేగింపుటుత్సవము జరిగిన వెనుక నిశ్శబ్దమగు నేచిన్న యింటనో తనకేర్పర చిన బసకు దను వారు కొనిపోవుదురని యాతరుణి యనుకొనెనే కాని, అలంకృతమై జనావళిచే బరివేష్టితయైన యొక సుందర భవనమునకు దానపుడేతెంచి, అచట గల్యాణ మంటపమున వివాహ వేదిక నధిష్టింతునని యా కలికి కలలోనైన దలంపలేదు. ఇంత యాకస్మికముగ, నింత సంపూర్ణముగ దన భాగ్యము ఫలించునని యా పడతి యెన్నడును భావింపలేదు. ఆ సుందరి యిపుడు తన యదృష్టమును దలపోయుటకును, తన నెచ్చెలులను బలుకరించుటకును వ్యవధానము గాంచకుండెను. ఇపుడిచట గూడిన ప్రేక్షకుల వదములు, పురోహితుని పలుకులు, ప్రాణేశుని పాణిగ్రహణము, సభాసదుల యాశీర్వాదములు, బంధుజనుల కానుకలు, మిత్రుల యభినందనములు - ఇవి యన్నియు నీలవేణికి గలలో గనిన విషయముల వలె దోచెను.

ఆనాడు వధూవరులను, వారి యాంతరంగిక మిత్రులను ఆశ్చర్య వాహినిని ముంచివేసిన యొక యుదంతమును గూర్చి యిచట బ్రస్తావింపక తీరదు. సదస్యులు చందన తాంబూలాదులు స్వీకరించి తమ నెలవులకు వెడలి పోవు సందడిలో, అపుడు వీధిలో నిలిచిన మోటారు బండిలో నుండి వచ్చి యొక భాగ్యవతి వివాహ వేదిక నుండి దిగుచుండెడి వధువు మెడలో నొక హారము వైచి, పెండ్లి వారు సపర్యలు పూర్తిగా గైకొనకయె వేవేగమె బండియెక్కి వెడలిపోయెను. విలువగల యా యాభరణము సమర్పించిన పుణ్యవతి ఎవ్వరో తెలిసికొని, ఆమెకు తమ కృతజ్ఞత జూప బెండ్లి వారికి వలను పడకుండెను. అంత వరుడు ప్రసాదరావు చౌదరి మిగుల ప్రయాసమున చేసిన విచారణ పర్యవసానమేమన, పెండ్లి కూతురి మెడలో హారము వైచిన సుదతీమణి న్యాయమూర్తి రాజరత్న మొదలియారి గారి ధర్మపత్ని యనియె. ■